పదో తరగతి పరీక్షలు షురూ

- విద్యార్థులు ఇబ్బంది పడకుండా సౌకర్యాలు కల్పించిన అధికారులు
- కేంద్రాల వద్ద పోలీసుల బందోబస్తు


కడెంలో నంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు

తానూరు: పదోతరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. తానూరు మండలంలోని ఎల్వి, భోసి, తానూరు ఉన్నత పాఠశాలల్లో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 448 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 447 మంది హాజరైనట్లు ఎంఈవో నరేందర్ తెలిపారు. తానూరు జిల్లా పరిషత్ పాఠశాలలోని పరీక్ష కేంద్రాన్ని తహసీల్దార్ లింగంమూర్తి తనిఖీ చేశారు. సీఎస్ శంకర్, సిబ్బంది ఉన్నారు.

కడెం: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో 248 మంది పరీక్ష రాయాల్సి ఉండగా.. వందశాతం హాజరైనట్లు సీఎస్ రమేశ్ తెలిపారు. పరీక్షా కేంద్రాన్ని తహసీల్దార్ ప్రభాకర్ సందర్శించారు.

లోకేశ్వరం: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలకు వందశాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. జెడ్పీ ఉన్నత పాఠశాలలో 115 మంది, జూనియర్ కళాశాలలో 140 మంది మొత్తం 255 మంది విద్యార్థులు హాజరయ్యారు. చీఫ్ సూపరింటెండెంట్ రాజేశ్వరం, నర్సింహాచార్యులు, డీవో భోజన్న, చంద్రనాగకాంత్ ఉన్నారు. పరీక్ష కేంద్రాలను తహసీల్దార్ మోతీరాం తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

భైంసారూరల్: మండలంలోని తిమ్మాపూర్ పాఠశాలలో 125 మందికి గాను అందరూ పరీక్ష రాసినట్లు చీఫ్ సూపరింటెండెంట్ ముత్యంరెడ్డి తెలిపారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

లక్ష్మణచాంద: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 174 మంది, వడ్యాల్‌లో 168 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా అందరూ హాజరైనట్లు అధికారులు తెలిపారు. సీఎస్‌లు భూషణ్, మొహన్, డీవోలు హరిప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 174 మంది విద్యార్థులకు గాను 173 మంది పరీక్షకు హాజరయ్యారు. ఒకరు గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ సదానందం, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ రామ్మోహన్ తెలిపారు.


బాసరలో బందోబస్తులో పోలీసులు


సోన్ పరీక్ష కేంద్రం వద్ద..

సోన్: మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాల, లెఫ్ట్ పోచంపాడు సాంఘిక సంక్షేమ గురుకులంలో తెలుగు పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు చీఫ్ సూపరిటెండెంట్లు గజపల్లి నర్సయ్య, ఆరాధన తెలిపారు. లెఫ్ట్ పోచంపాడు గురుకులంలో 162 మంది, సోన్ ఉన్నత పాఠశాలలో 135 మంది పరీక్ష రాయాల్సి ఉండగా వందశాతం హాజరైనట్లు పేర్కొన్నారు.

పెంబి: మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 92 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా.. వందశాతం హాజరు నమోదైనట్లు ఎంఈవో రాంచందర్ తెలిపారు. తహసీల్దార్ లక్ష్మణ్, ఎస్సై హన్మాండ్లు తదితరులున్నారు.

ఖానాపూర్: పట్టణంలోని ఉన్నత పాఠశాల, గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల, బాలికల జెడ్పీహెచ్ఎస్‌లో పరీక్షా కేంద్రాలను తహసీల్దార్ సుజాత, ఎస్సై రాహుల్ గైక్వాడ్, అధికారులు పరిశీలించారు.

బాసర: మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 164 మంది పరీక్ష రాసినట్లు అధికారులు తెలిపారు. తహసీల్దార్ పవన్‌చంద్ర, ఎస్సై గణేశ్, ఇతర అధికారులు ఏర్పాట్లు చేశారు.

సహాయకులతో పరీక్ష రాసిన దివ్యాంగులు..

కుంటాల: కుంటాల ఉన్నత పాఠశాలలో దివ్యాంగులైన విద్యార్థులు సాంగ్వి అంజలి(మల్టీపుల్ డిజబులిటీ), సాంగ్వి అక్షయ(చెవి, మూగ), రొడ్డ లక్ష్మి ప్రసన్న(లో విజన్, అర్థో) పదో తరగతి చదువుతున్నారు. వీరికి సహాయకులుగా అదే పాఠశాలకు చెందిన తొమ్మిది తరగతి విద్యార్థులు గౌతమి, సిందూజ, రవళిక కుంటాల ఆదర్శ పాఠశాలలోని పరీక్ష కేంద్రానికి వెళ్లి పరీక్ష రాశారు.

కుంటాల: మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో 198 మంది విద్యార్థులకు గాను అందరూ హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ రాజేశ్వర్, డీవో పురుషోత్తం తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని ఎస్సై భాస్కరాచారి పరిశీలించారు.


తానూరు: ఎల్విలో తనిఖీ చేస్తున్న అధికారులు


లక్ష్మణచాందలో..


కుంటాల: దివ్యాంగులను, వారి సహాయకులను కేంద్రానికి తీసుకొస్తున్న ఐఈఆర్పీ రాజ్‌కుమార్

కుభీర్: మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 269 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు అధికారులు తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్ గంగామోహన్, సురేశ్ ఉన్నారు.

పరీక్ష కేంద్రాలు తనిఖీ చేసిన ఏఎస్పీ

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని పలు పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాలను ఏఎస్పీ రాజేశ్‌మీనా ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు బందోబస్తు పరిశీలించారు. చీఫ్ సూపరిటెండెంట్లకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

దస్తురాబాద్: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 139 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు వెంకటరమణ తెలిపారు.

అనాథ మహిళకు వైద్యం

బాసర: మండలకేంద్రంలోని శారదనగర్‌లో విద్యుత్‌శాఖ కార్యాలయానికి ఎదుట ప్రధాన రోడ్డుపై శుక్రవారం ఓ అనాథ మహిళ అనారోగ్యంతో పడి ఉండడంతో పోలీసులు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు జిడ్డు సుభాష్ యాదవ్ ఆమెను 108 అంబులెన్స్‌లో భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్యం అందేలా చూశారు. సదరు మహిళ కొంతకాలంగా కాలనీలో ప్లాస్టిక్ వస్తువులను ఏరుకుంటూ జీవనం సాగిస్తోంది. రోడ్డుపై పడి ఉండటంతో వారు గమనించి 108కు సమాచారమిచ్చారు. దగ్గరుండి వాహనంలో ఎక్కించి ఆసుపత్రికి తరలించారు.

క్షీరాభిషేకం

కుంటాల: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బీసీలకు42 శాతం రిజర్వేషన్ల అమలుతోపాటు ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడం చారిత్రాత్మక విజయమని సింగిల్‌విండో మాజీ చైర్మన్ జుట్టు లక్ష్మణ్ పేర్కొన్నారు. శుక్రవారం, మండలంలోని సూర్యాపూర్ గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. దేవిదాస్, మహేశ్, ఏఎంసీ డైరెక్టర్లు తాటి మహిపాల్, సాయికిరణ్, సాయన్న, రమేశ్, గజ్జారాం, కమలాకర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పనులు ప్రారంభం

లక్ష్మణచాంద: మండలంలోని వడ్యాల్ గ్రామంలో శుక్రవారం ఉపాధి నిధులు రూ.30 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు పనులను డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓడ్నాల రాజేశ్వర్, నిర్మల్ ఏఎంసీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, రాజేశ్వర్, నరేశ్‌రెడ్డి, నారాగౌడ్, రాజేశ్వర్, సిరాజ్, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

రుణాలు పునరుద్ధరించుకోవాలి

కుంటాల: సహకార బ్యాంకులో తీసుకున్న పంట రుణాలను మార్చి 31 లోగా పునరుద్ధరించుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ సట్ల గజ్జారాం, కార్యదర్శి మురళి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దీర్ఘకాలిక రుణాలు చెల్లించి, స్వల్ప కాలిక రుణాలను పునరుద్ధరించుకుంటే సకాలంలో వడ్డీ ప్రయోజనం పొందవచ్చని కోరారు.

రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలి

- 15వ సామాజిక తనిఖీ ప్రజావేదికలో డీఆర్డీవో విజయలక్ష్మి
- రూ.10,609 రికవరీకి ఆదేశం

లక్ష్మణచాంద: ఉపాధిహామీ పథకం పనులకు సంబంధించిన రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని డీఆర్డీవో విజయలక్ష్మి.. సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించిన 15వ సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఆమె పాల్గొని మాట్లాడారు. మొదట మండలంలోని 17 గ్రామపంచాయతీల్లో 2023–24 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధిహామీ పనుల వివరాలను తనిఖీ బృందం సభ్యులు వెల్లడించారు. ఈ సందర్భంగా డీఆర్డీవో మాట్లాడారు. ఏడు రకాల రికార్డులను సరిగా నమోదు చేయడం లేదన్నారు. గ్రామపంచాయతీల్లో సిటిజన్ చార్ట్‌లను అతికించడం లేదని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో సగానికి పైగా ఫీల్డ్ అసిస్టెంట్ (ఎఫ్ఏ)లు లేరని.. దీంతో పని ప్రదేశంలో కూలీల హాజరు ఫొటోలను అప్‌లోడ్ చేయడంలో కొంత జాప్యం నెలకొంటుందని పేర్కొన్నారు. మస్టర్ల నిర్వహణ, సిటిజన్ చార్టుల ఏర్పాటు, నర్సరీ రికార్డుల నమోదు పనులను బాధ్యతగా తీసుకుంటే తప్పులు దొర్లవని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఆడిట్ నివేదికపై విచారణ జరిపి కలెక్టర్‌కు నివేదించనున్నట్లు పేర్కొన్నారు.


లక్ష్మణచాంద: ప్రజావేదికలో మాట్లాడుతున్న డీఆర్డీవో విజయలక్ష్మి

సిబ్బందికి జరిమానా

మండలంలో జరిగిన ఉపాధి పనుల్లో మొత్తం రూ.10,609 రికవరీకి ఆదేశించినట్టు ఆమె తెలిపారు. ఇందులో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు రూ.1,845 రికవరీ, రూ.5000 జరిమానా, ఎఫ్ఏలకు రూ.1512 రికవరీ, టీఏలకు రూ.1252 రికవరీ, ఈసీకి రూ.1000 రికవరీకి ఆదేశించామని పేర్కొన్నారు.

నర్సరీల్లో ఔషధ మొక్కలను పెంచాలి..

కొందరు కార్యదర్శులు నర్సీల్లో ఇష్టానుసారం మొక్కలు పెంచుతున్నారని.. కలెక్టర్ ఆదేశాల మేరకు నర్సరీల్లో కరివేపాకు, నిమ్మ, దానిమ్మ, రణపాల, నల్లేరుతోపాటు ఔషధ మొక్కలను పెంచేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఇటీవల జలశక్తి అభియాన్ బృందం మండల పర్యటనకు వచ్చినప్పుడు పొట్టపెల్లి(కే) నర్సరీ పరిశీలించి ఔషధ మొక్కలు పెంచుతున్న ఫొటోలను జలశక్తి యాప్‌లో నమోదు చేసి హర్షం వ్యక్తం చేశారని గుర్తు చేశారు. ఇందులో ఎంపీడీవో రాధతోపాటు గతంలో పనిచేసిన ఎంపీడీవోలు, ఏపీవో ప్రమీల, టీఏ దినేశ్, భీమ్, ఆడిట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

‘2011 లెక్కలతో గోసంగి కులస్తులకు నష్టం’

ఖానాపూర్: ప్రభుత్వం 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందడంతో గోసంగి కులస్థులకు తీవ్ర నష్టం వాటిల్లనుందని ఆ కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్యాల సాయిచరణ్ అన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన జిల్లా కమిటీ ఎన్నిక సమావేశానికి హాజరై మాట్లాడారు. గోసంగి ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలన్నారు. గోసంగి కుల సంక్షేమసంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 2025 వరకు సమగ్ర జనాభా లెక్కలు చే యించి ప్రభుత్వానికి నివేదించడంతోపాటు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు సాధించుకునే దిశగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్, ఉపాధ్యక్షుడు జె.రవీందర్, కోశాధికారి అంకమొల్ల రమేశ్, రాష్ట్ర అధికార ప్రతినిధి కలమడుగు తిరుపతి తదితరులున్నారు.


జిల్లా కార్యవర్గంతో రాష్ట్ర అధ్యక్షుడు సాయిచరణ్

జిల్లా కార్యవర్గం ఎన్నిక..

అనంతరం జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా దాసరి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కుచన్‌పల్లి త్రివెండర్, జిల్లా అధికార ప్రతినిధిగా కత్తెరపాక శ్రీదర్, జిల్లా ప్రచార కార్యదర్శిగా దాసరి నాగరాజు, జిల్లా సంయుక్త కార్యదర్శులుగా జన్నారపు రాకేశ్, మునుగూరి గణేశ్, గౌరవ సలహాదారులుగా దండు రాజేశ్వర్, తైదాల శంకర్, సొన్నాయిల రవి, అల్లె రాజేశ్వర్, దాసరి బాపన్న, కత్తెరపాక రాజేశ్వర్, మునుగూరి తిరుపతి, గంగరాజం ఎన్నికయ్యారు.

‘భారం తగ్గించేందుకే ఒకే దేశం– ఒకే ఎన్నిక’

ఖానాపూర్: దేశ ప్రజలపై భారం తగ్గించేందుకే వన్ నేషన్–వన్ ఎలక్షన్(ఒకే దేశం–ఒకే ఎన్నిక) అమలు దిశగా ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం అడుగులు వేస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితీష్ రాథోడ్ అన్నారు. పట్టణంలోని పీఆర్‌టీయూ భవన్‌లో శుక్రవారం బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఒకే దేశం ఒకే ఎన్నిక అమలైతే ఉపయోగాలను పార్టీ శ్రేణులకు వివరించారు. కార్యక్రమంలో అంకం మహేందర్, రవీందర్‌రెడ్డి, ఉపేందర్, మనోజ్, శ్రీనివాస్, స్వామి, అనిల్ రావు, రవి, బుచ్చన్న, రవీందర్, గిరి, రాజేశ్వర్, భూమన్న, రమేష్, సురేందర్ తదితరులు ఉన్నారు.

దస్తురాబాద్: పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితీశ్ రాథోడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని గొడిసీర్యా గ్రామానికి చెందిన ఎల్లయ్య అనే బీజేపీ కార్యకర్త ఇటీవల ఆటో ప్రమాదంలో గాయపడగా.. శుక్రవారం అతడిని పరామర్శించి రూ.ఐదు వేలను ఆర్థికసాయంగా అందించారు. పానుగంటి రాజు, సత్తన్న తదితరులు ఉన్నారు.


ఖానాపూర్‌లో మాట్లాడుతున్న రితీష్ రాథోడ్

రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

ఖానాపూర్: ప్రభుత్వం అందిస్తున్న 25శాతం రాయితీని సద్వినియోగం చేసుకొని అర్హులు తమ ప్లాట్లను ఈనెల 31లోపు క్రమబద్ధీకరించుకోవాలని మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ఎల్‌ఆర్ఎస్ మేళాలో మాట్లాడారు. దరఖాస్తుదారుల కోసం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యశిబిరం

సోన్: మండలంలోని కడ్తాల్ గ్రామంలో శుక్రవారం శ్రీ వందన ఆసుపత్రి నిర్మల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వి.సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేసిన శ్రీ వందన ఆసుపత్రి వైద్యులు వి.సురేశ్‌గౌడ్, సతీశ్‌ప్రసాద్, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. దేవేందర్ గౌడ్, బర్మ రాజనరసయ్య, గంగాదాస్, భీమేశ్, రంజిత్‌గౌడ్, రెహమాత్, అశోక్, ఇబ్రహీం, విజయ్ గౌడ్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

అడవులతోనే మానవాళి మనుగడ


సోన్ : చెట్లకు పూల రాఖీలు కడుతున్న విద్యార్థులు


పెంబి: మాట్లాడుతున్న అధికారి ప్రతాప్‌నాయక్

సోన్: అడవులతోనే మానవాళి మనుగడ సాధ్యమని పలువురు పేర్కొన్నారు. మండలంలోని కడ్తాల్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జాతీయ అటవీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలోని మొక్కలకు పూలతో తయారు చేసిన రాఖీలను కట్టారు. ఉపాధ్యాయులు రమేశ్ బాబు, ప్రభాకర్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్: అటవీ సిబ్బంది విధులు నిర్వహిస్తూనే ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఎఫ్ఆర్‌వో కిరణ్ అన్నారు. ప్రపంచ అటవీ దినోత్సవం పురస్కరించుకుని పట్టణంలోని అటవీశాఖ కార్యాలయంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. అనంతరం అటవీశాఖ అధికారులు, సిబ్బందికి వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. వైద్యులు సాయికిరణ్‌రెడ్డి, జగన్నాథం, సాయికిరణ్, నాగరాజు, చిత్రలత తదితరులు ఉన్నారు.

నర్సాపూర్(జి): మండలకేంద్రంలోని కేజీబీవీలో అడవులు, వన్యప్రాణులు వాటి ప్రాముఖ్యతపై విద్యార్థినులకు ఎఫ్ఎస్ఓ ఆలేఖ్య అవగాహన కల్పించారు. పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఎఫ్‌బీఓలు సాయారెడ్డి, ఫాజిల్ ఉన్నారు.

పెంబి: మండలంలోని లోతర్యతాండలో పెంబి అటవీరేంజ్, సిర్పూర్ పేపర్ మిల్లు, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అటవీ దినోత్సవం నిర్వహించారు. నీలగిరి సాగుకు కృషి చేసిన గుగ్లావత్ రెడ్డి, గణేశ్‌ను అధికారులు సన్మానించారు. డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రతాప్ నాయక్, సిర్పూర్ పేపర్ మిల్లు ప్లాంటేషన్ అధికారి శ్రీధర్, ఎఫ్ఎస్‌వోలు సుందర్, సుధాకర్, ఎఫ్‌బీవోలు స్రవంతి, కిరణ్, గంగారాం, ఆశిష్, ఏఈవో రాజ్‌కుమార్, రైతులు ఉన్నారు.

ఇఫ్తార్ విందు

ఖానాపూర్: రంజాన్ మాసం పురస్కరించుకుని ఖానాపూర్ కోర్టు బార్ అసోసియేషన్ గదిలో న్యాయవాది కామోజీ వేణుగోపాల్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఖానాపూర్ కోర్టు జడ్జి జితిన్ హాజరయ్యారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.సురేశ్, ఏజీపీ ఆసిఫ్ అలీ, న్యాయవాదులు షబ్బీర్‌పాషా, సలీంఖాన్, వెంకట్ మహేంద్ర, శేఖర్, కిశోర్‌నాయక్, సిలివేరి వేణు, మల్లిఖార్జున్, ప్రదీప్, రవి, మణిరాం పాల్గొన్నారు.

పంచగుడిలో..

లోకేశ్వరం: మండలంలోని పంచగుడి మజీద్‌లో ముస్లింలకు అదే గ్రామానికి చెందిన ఇంద్రకరణ్‌గౌడ్ ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేశారు. పీరుపటేల్, శంకర్‌పటేల్, శంకర్, రాజన్న, సాయారెడ్డి, యోగేశ్, సుదర్శన్‌గౌడ్, నల్లరవికుమార్, పోశెట్టి, మనీష్, భోజన్న, గంగాధర్ పాల్గొన్నారు.

లోకేశ్వరం: పంచగుడి శివారులో దెబ్బతిన్న మొక్కజొన్న పంట



ముధోల్ మండలం ఆష్టలో..



అకాల నష్టం

లోకేశ్వరం: జిల్లాలో గురువారం రాత్రి, శుక్రవారం ఉదయం కురిసిన ఈదురుగాలుల వర్షానికి పంటలు దెబ్బతిన్నాయి. కల్లాల్లో ఆరబోసిన ధాన్యం తడిసింది. మండలంలోని అబ్దుల్లాపూర్, కన్నాపూర్, రాయపూర్‌కాండ్లీ, ధర్మోరా, పంచగుడి, పిప్రి, బామ్నికే గ్రామాల్లో మొక్కజొన్న, జొన్న, నువ్వు పంటలు దెబ్బతిన్నాయి. నష్టపరిహారం చెల్లించాలని రైతులు వేడుకుంటున్నారు.

కుంటాల: మండలంలోని గ్రామాల్లో ఈదురు గాలుల వానలకు పంట ఉత్పత్తులు తడిశాయి.

ముధోల్: మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆష్టా, బ్రహ్మణ్‌గావ్, గన్నారం, బోరేగావ్, వితోలిలో మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. రోడ్లపై చెట్లు నెలకొరిగాయి. గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

‘నిధులు అడిగితే అరెస్టు చేస్తున్నారు’

నిర్మల్‌చైన్‌గేట్: విద్యారంగానికి 20 శాతం నిధులు అడిగితే ప్రభుత్వం అరెస్ట్ చేయిస్తోందని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సింగారి వెంకటేశ్ అన్నారు. పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్తారనే సమాచారంతో వెంకటేశ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చలో అసెంబ్లీని భగ్నం చేసేందుకే అక్రమ అరెస్టులకు పూనుకున్నారని తెలిపారు.

చివరి ఆయకట్టుకు నీరందించాలి

కడెం: సదర్మాట్ చివరి ఆయకట్టు వరకు సాగునీరందించాలని సదర్మాట్ కాలువ సాధన సమితి అధ్యక్షుడు హపవత్ రాజేందర్ అన్నారు. శుక్రవారం కడెంలోని నీటిపారుదలశాఖ కార్యాలయంలో ఈఈ విఠల్‌కు వినతిప్రతం అందజేశారు. వరిపొలాలకు నీరందకుంటే ఎండిపోయే ప్రమాదం ఉందని విన్నవించారు. రమేశ్, నరేందర్‌రెడ్డి, తిరుపతి, మల్లారెడ్డి తదితరులున్నారు.

క్లుప్తంగా

నేడు నీటి సరఫరా బంద్

భైంసాటౌన్: పట్టణంలోని పలు ప్రాంతాల్లో శనివారం నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ బి.రాజేశ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కుంచావాలి రిజర్వాయర్ వద్ద మరమ్మతుల నేపథ్యంలో నర్సింహనగర్, రాజీవ్ నగర్, మదీనాకాలనీ, పులే నగర్, వినాయక్ నగర్, రామ్‌నగర్, రాహుల్ నగర్, ఏపీ నగర్, పిప్రి కాలనీ, సుభాష్‌నగర్, శాస్త్రినగర్, గోపాల్‌నగర్, ఓవైసీ నగర్ కాలనీల్లో నీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

రోడ్లపై తోపుడుబండ్లు వద్దు


మాట్లాడుతున్న ఏఎస్పీ రాజేశ్ మీనా

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో రోడ్లపై ఏర్పాటు చేసిన తోపుడుబండ్లను నిర్మల్ ఏఎస్పీ రాజేశ్‌మీనా తొలగింపజేశారు. రోడ్లపై తోపుడుబండ్లతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందని సూచించారు. రోడ్లపై ఆటోలను నిలిపి ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని ఆటోడ్రైవర్లకు సూచించారు. పట్టణ సీఐ ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

ముగిసిన నామినేషన్లు

నిర్మల్‌టౌన్: నిర్మల్ బార్ అసోసియేషన్ 2025–26 ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం ముగిసినట్లు ఎన్నికల అధికారులు సూనె గంగాధర్, ఓస మహేందర్ తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి అల్లూరి మల్లారెడ్డి, లోకా లక్ష్మారెడ్డి ,కల్వకుంట్ల వినోద్‌రావు నామినేషన్లు దాఖలు చేశారు. ప్రధాన కార్యదర్శి పదవికి వి.వీరమణారావు, షేర్ నరేందర్, ఉపాధ్యక్ష పదవికి అంపోలి నర్సారెడ్డి, కోశాధికారి పదవికి సీహెచ్ అర్చన, సంయుక్త కార్యదర్శి పదవికి ఎ.ముత్తన్న, లైబ్రరీ కార్యదర్శి పదవికి ఆర్.రత్నం, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శి పదవికి పి.వంశీకృష్ణ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈనెల 22న నామినేషన్ల ఉపసంహరణ, 27న ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారులు పేర్కొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు

దస్తురాబాద్: మైనర్లకు వాహనాలిస్తే యజమానులపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై సి.అశోక్ సూచించారు. శుక్రవారం మండలంలోని భూత్కూర్ ఎక్స్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనదారులు అన్ని ధ్రువపత్రాలు కలిగి ఉండాలన్నారు. డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి ఇద్దరిపై కేసు నమోదు చేశారు. అనంతరం మున్యాల లో రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సిబ్బంది పాల్గొన్నారు.

ఆశవర్కర్ల నిరసన


నిరసన తెలుపుతున్న ఆశవర్కర్లు

కుంటాల: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం కుంటాలలో ఆశవర్కర్లు నిరసన వ్యక్తం చేశారు. కనీస వేతనం నెలకు రూ.26 వేలు అందించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. వైద్యురాలు శృతిరెడ్డికి వినతిపత్రం అందించి విధులకు హాజరయ్యారు. ఆశ కార్యకర్తల సంఘం మండల కన్వీనర్ ఇంద్రమాల, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మిత్రుల అండ


సాయం అందిస్తున్న మిత్రులు

నర్సాపూర్(జి): మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన గుండోజి నాగార్జునకు ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరిగింది. తనతో కలిసి నర్సాపూర్(జి) జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2002–03లో పదోతరగతి చదివిన పూర్వవిద్యార్థులు రూ.20వేలను జమ చేశారు. నిర్మల్‌లోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో నాగార్జున చికిత్స పొందుతుండగా శుక్రవారం వారు వెళ్లి బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు.

సోన్ సీఐకి సన్మానం

సోన్: సోన్ సీఐగా నియమితులైన గోవర్ధన్ రెడ్డిని శుక్రవారం తన కార్యాలయంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించి.. పుష్పగుచ్ఛం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేకర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన అధ్యాపకులు

కుంటాల: కుంటాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెగ్యులర్ అధ్యాపకులు శుక్రవారం విధుల్లో చేరారు. రమ్య(గణితం), సంగీత(రసాయనశాస్త్రం), సురేష్(హిందీ), ఉమేష్(జంతుశాస్త్రం), లింగయ్య(తెలుగు) హరీశ్(ఇంగ్లిష్) చేరినట్లు డీఐఈవో పరుశురాం తెలిపారు. ప్రిన్సిపాల్ తుకారాం సన్మానించారు.